## పన్ను చెల్లింపుదారుల సమాచార సిరీస్

# కస్టమ్స్ బ్యాగేజీ నియమాలు

కస్టమ్స్ మరియు కేంద్ర పన్నుల శాఖ

హైదరాబాద్ జోన్

## పన్ను చెల్లింపుదారుల సమాచార సిరీస్

# కస్టమ్స్ బ్యాగేజీ నియమాలు

**కస్టమ్స్ మరియు కేంద్ర పన్నుల శాఖ**

**హైదరాబాద్ జోన్**

# ముందుమాట

విదేశాల నుండి భారతదేశంలో ప్రవేశించే ప్రయాణికులు కస్టమ్స్ తనిఖీ తరువాత మాత్రమే విమానాశ్రయం బయటకు రావలెను. ఈ విషయంలో, ప్రయాణికులు సజావుగా మరియు సౌకర్యవంతంగా ప్రయాణించడానికి మరియు విమానాశ్రయాలలో వారి సామానుకు అవాంతరాలు లేని క్లియరెన్స్ కోసం ప్రభుత్వం కొన్ని నియమాలు మరియు విధానాలను సూచించింది.

హైదరాబాద్ కస్టమ్స్ మరియు సెంట్రల్ టాక్స్ జోన్, పన్ను చెల్లింపుదారులు మరియు విదేశాల నుండి వచ్చే ప్రయాణీకులకు చట్టం మరియు విధానాల యొక్క వివిధ కోణాలపై అవగాహన కల్పించడంలో చాలా చురుకుగా ఉంది. అందులో భాగంగా, కస్టమ్స్ బ్యాగేజీ నియమాలు మరియు సంబంధిత విధానాలలోని సందేహాలను సులభమైన పద్ధతిలో నివృత్తి చెయ్యటం కోసం ఈ చిన్ని పుస్తకం ప్రచురించబడింది.

మా ఈ ప్రయత్నం విదేశాల నుంచి ప్రయాణించే భారతీయ ప్రయాణికులకు మేలు చేస్తుందని ఆశిస్తున్నాం.

ఎం.ఆర్.ఆర్.రెడ్డి,<br>
కమిషనర్, కస్టమ్స్,<br>
హైదరాబాద్<br>
డిసెంబర్ 2021

# కస్టమ్స్ బ్యాగేజీ నియమాలు మరియు విధానాలు

## బ్యాగేజీగా  అనుమతించబడిన వస్తువులు

కొద్దికాలం విదేశాలలో బస చేసిన తర్వాత భారతదేశానికి తిరిగి వస్తున్న భారతీయులు ఈ క్రింది వస్తువులను భారతదేశంలోకి బ్యాగేజీగా తీసుకురావచ్చు:

(1) ఎలాంటి కస్టమ్స్ సుంకం చెల్లించకుండానే కింది వస్తువులను భారతదేశంలోకి తీసుకురావచ్చు:

ఎ) వినియోగించిన వ్యక్తిగత వస్తువులు (నగలు మరియు టీవీ మినహాయించి) మరియు  రోజువారీ అవసరాలు (బట్టలు, సౌందర్య సాధనాలు, గృహోపకరణాలు మొదలైనవి)

బి) ఒక ల్యాప్‌టాప్ (18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రయాణికులకు మాత్రమే)

(2) ఏదైనా ప్రయాణికుడు, పై పేరా (1) లో పేర్కొన్న అంశాలతో పాటు, క్రింది వస్తువులను కూడా ఏ కస్టమ్స్ డ్యూటీ చెల్లించకుండానే తనతో తెచ్చుకోవచ్చు.  అయితే వాటి సంచిత విలువ రూ. 50,000/- (డ్యూటీ ఫ్రీ బ్యాగేజీ అలవెన్స్) మించ కూడదు.

ఎ) మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లు

బి) సరికొత్త దుస్తులు, బొమ్మలు, పరిమళ ద్రవ్యాలు, గడియారాలు

సి) 2 లీటర్ల వరకు మద్యం (తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ మార్గదర్శకాల ప్రకారం 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రయాణికులకు మాత్రమే)

d) ప్యాకెట్లపై చిత్ర హెచ్చరికలతో కూడి ఉన్న 100 స్టిక్స్ వరకు సిగరెట్లు (18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రయాణికులకు మాత్రమే)

ఇ) ఏదైనా ఇతర నిషేధించబడని/నిరోధిత వస్తువులు

**గమనిక** : పై పేరా (2)లోని వస్తువులు వాణిజ్య పరిమాణంలో అనుమతించబడవు.

**గమనిక** : సంచిత విలువ రూ. 50,000/- మించినట్లయితే, తెచ్చిన వస్తువులపై కస్టమ్స్ డ్యూటీ చెల్లించాలి. ఒక ప్రయాణికుడి యొక్క డ్యూటీ-ఫ్రీ బ్యాగేజీ అలవెన్స్‌ను ఏ ఇతర తోటి ప్రయాణికుడితోనూ కలపడం సాధ్యం కాదని మీరు దయచేసి గమనించవలెను.

**గమనిక** : LCD/LED/ప్లాస్మా టెలివిజన్‌లకు బ్యాగేజీ అలవెన్స్ అర్హత లేదు మరియు దిగువ పేరా (3)లో పేర్కొన్న విధంగా పూర్తి విలువపై బ్యాగేజీ రేట్ అమలవుతుంది. పాత, ఉపయోగించిన లేదా కొత్త టీవీతో సంబంధం లేకుండా అన్ని టీవీలు (ఏదేని పరిమాణం) పై కస్టమ్స్ డ్యూటీ

చెల్లించాలి. అయితే, నిబంధనల ప్రకారం తగిన తరుగుదల (Depreciation) క్లెయిమ్ చేయవచ్చు.

**గమనిక** : ఏ రూపంలో ఉన్న బంగారానికైనా బ్యాగేజీ అలవెన్సు లభించదు. దిగువ పేర్కొన్న విధంగా సుంకం చెల్లించ వలెను.

## కస్టమ్స్ డ్యూటీ రేటు

డ్యూటీ ఫ్రీ బ్యాగేజీ అలవెన్స్ వర్తించే విలువ (రూ.50,000/-) కంటే ఎక్కువ విలువ కలిగిన అన్ని బోనఫైడ్ వస్తువులపై కస్టమ్స్ డ్యూటీ చెల్లించాలి. కస్టమ్స్ సుంకాల రేటు క్రింది విధంగా ఉంది:

| వరుస సంఖ్య | బ్యాగేజీ | ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ | సాంఘిక సంక్షేమ సెస్ (10%) | మొత్తం సుంకం (%) |
|---|---|---|---|---|
| 1 | టీవీ (అన్ని పరిమాణాలు/కొత్తవి/ఉపయోగించినవి/పాతవి) | 35% | 3.5% | 38.5 |
| 2 | మద్యం | 150% | 15% | 165 |
| 3 | సిగరెట్లు/సిగార్లు/పొగాకు | 100% | 10% | 110 |
| 4 | పైన పేరా (2)లో పేర్కొన్న అన్ని ఇతర అనుమతించదగిన వస్తువులు | 35 | 3.5 | 38.5 |

**గమనిక** : వస్తువులు అంతర్జాతీయ సరిహద్దులను దాటుతున్నందున, ప్రయాణికుడు విదేశాలలో కొనుగోలు చేసే సమయంలో వస్తువులపై పన్నులు చెల్లించినప్పటికీ, పైన సూచించిన కస్టమ్స్ సుంకం చెల్లించవలెను.

**భారతీయ లేదా విదేశీ కరెన్సీ**

భారతీయ కరెన్సీని తీసుకురావడం నిషేధించబడింది. అయితే, సాధారణంగా భారతదేశంలో నివసిస్తున్న ప్రయాణికుల విషయంలో విదేశాలకు వెళ్లి తిరిగి వస్తున్నట్లయితే, **భారతీయ కరెన్సీ** రూ. 25,000/- వరకు అనుమతించ బడుతుంది. ఎవరైనా ఎలాంటి పరిమితి లేకుండా **విదేశీ కరెన్సీ/మార్పిడిని** భారతదేశంలోకి తీసుకు రావచ్చు. ఏదేమైనప్పటికీ, క్రింది సందర్భాలలో సూచించిన కరెన్సీ డిక్లరేషన్ ఫారమ్‌లో విదేశీ మారకం/కరెన్సీ డిక్లరేషన్ చేయవలసి ఉంటుంది:-

ఎ) విదేశీ కరెన్సీ నోట్ల విలువ US$ 5000/- లేదా తత్సమానం కంటే ఎక్కువగా ఉంటే.

బి) విదేశీ కరెన్సీ మార్పిడి యొక్క మొత్తం విలువ (కరెన్సీ నోట్లు, బ్యాంక్ నోట్లు, ట్రావెలర్ చెక్కులు మొదలైన వాటి రూపంలో) US$ 10,000/- లేదా దానికి సమానమైన విలువను మించి ఉంటే.

**బంగారం దిగుమతి**

భారతీయ సంతతికి చెందిన ప్రయాణికుడికి లేదా చెల్లుబాటు అయ్యే భారతీయ పాస్‌పోర్ట్‌ను కలిగి ఉన్న ప్రయాణికుడికి సంబంధించి బంగారంపై కస్టమ్స్ సుంకం కింది విధంగా వర్తిస్తుంది. బ్యాగేజీలో అనుమతించబడిన బంగారం గరిష్ట పరిమితి (నగలతో సహా) 1 కేజీ మాత్రమే.

| విదేశాలలో ఉండే కాలం | డ్యూటీ ఫ్రీ అలవెన్స్ | డ్యూటీ రేటు |
|---|---|---|
| 6 నెలల కంటే తక్కువ | శూన్యం | 38.5% |
| 6 నెలల నుండి 1 సంవత్సరం | శూన్యం | 13.75% |
| 1 సంవత్సరం కంటే ఎక్కువ | ఆభరణాలు: పురుషులు తమ బోనఫైడ్ బ్యాగేజీలో 20 గ్రాముల వరకు లేదా రూ. 50,000/- విలువ వరకు ఆభరణాలను ఉచితంగా తీసుకురావడానికి అనుమతి ఉంది. (మహిళ విషయంలో 40 గ్రాములు /రూ.1,00,000) | 13.75% |

**గమనిక** : ప్రయాణికుడు ఏ రూపంలోనైనా స్వచ్ఛమైన బంగారాన్ని (24KT లేదా 999.9) తీసుకువస్తున్నట్లయితే, కస్టమ్స్ సుంకం చెల్లించవలెను.

**ఆభరణాలు**

ఆభరణాలతో ప్రయాణించే ప్రయాణికులు భారతదేశం నుండి బయలుదేరేటప్పుడు "ఎగుమతి ధృవీకరణ పత్రం" (Export Certificate) తీసుకోవాలి మరియు భారతదేశానికి చేరుకునే సమయంలో దానిని కస్టమ్స్ అధికారులకు చూపించవలసి ఉంటుంది.

ఆభరణాలు, ల్యాప్‌టాప్‌లు, అత్యాధునిక వీడియో కెమెరాలు, అత్యాధునిక మొబైల్‌లు మొదలగు ఖరీదైన ఎలక్ట్రానిక్ పరికరాలను తమతో పాటు తీసుకువెళ్లే ప్రయాణికులు భారతదేశానికి తిరిగి రావాలని ప్లాన్ చేసుకున్నట్లయితే, తిరుగు ప్రయాణంలో ఆ వస్తువుకు ఎటువంటి సుంకం విధించబడకుండా వారు "ఎగుమతి ధృవీకరణ పత్రం" (Export Certificate) ను పొందవలెనని సలహా. ఎగుమతి ధృవీకరణ పత్రం కాల పరిమితి 2 సంవత్సరాలు.

బంగారం, ఆభరణానికి సంబంధించి వాల్యుయేషన్ సర్టిఫికేట్ పొందడానికి మీరు క్రింది అధీకృత విలువదారులను (Authorised Valuers) సంప్రదించవచ్చు: శ్రీ విజయ్ కుమార్ (9849817735) శ్రీ సత్యనారాయణ శర్మ (9396572636), మరియు శ్రీ బన్వర్‌లాల్ జైన్ (9391031389).

**నిష్క్రమణ వీసా (Exit VISA)**

ఎగ్జిట్ వీసాపై భారతదేశానికి తిరిగి వచ్చే ప్రయాణికుడికి అదనపు రాయితీ లేదు.

**డ్రోన్లు**

డ్రోన్లు దిగుమతి కోసం పరిమితం చేయబడిన వస్తువులు (Restricted Items). డ్రోన్‌లను కలిగి ఉన్న ప్రయాణికులు రెడ్ ఛానల్‌ని ఎంచుకోవాలి మరియు కస్టమ్స్ డిక్లరేషన్ ఫారమ్‌లోని ప్రత్యేక కాలమ్‌లో దానిని ప్రకటించాలి. దిగుమతిదారు DGFT నుండి దిగుమతి లైసెన్స్ కలిగి ఉండాలనే షరతులకు లోబడి డ్రోన్‌లు అనుమతించబడతాయి, మరియు దిగుమతి చేసుకోవడానికి DGCA నుండి వస్తువుల యొక్క సరైన పేరు, మోడల్ మరియు స్పెసిఫికేషన్‌లు కలిగి ఉన్న ముందస్తు అనుమతి ఉండాలి.

**పెంపుడు జంతువులు**

ప్రతి ప్రయాణికుడికి రెండు పెంపుడు జంతువుల (కుక్కలు లేదా పిల్లులు) వరకు బ్యాగేజీగా అనుమతించబడతాయి, అది కూడా రెండు సంవత్సరాల నిరంతర (continuous) విదేశీ నివాసం తర్వాత **తమ నివాసాలను** భారతదేశానికి **బదిలీ** చేసే వ్యక్తులకు మాత్రమే. అంతే కాకుండా, ఆయా దేశంలో పొందిన ఆరోగ్య ధృవీకరణ పత్రాన్ని మరియు భారత దేశంలో పొందిన animal quarantine సర్టిఫికేట్ ను సమర్పించాలి.

## మరణించిన వ్యక్తి యొక్క సామాను

మరణించిన వ్యక్తికి చెందిన వాడిన, బోనఫైడ్ వ్యక్తిగత మరియు గృహ పరికరాలు సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి అనుమతించబడుతుంది. అయితే, క్లియరెన్స్ సమయంలో ఆయా వస్తువుల యాజమాన్యానికి సంబంధించి, సంబంధిత భారతీయ మిషన్ (ఎంబసీ/హైకమీషన్/కాన్సులేట్) నుండి సర్టిఫికేట్ సమర్పించబడే షరతులకు లోబడి, ఆ అనుమతి ఇవ్వబడుతుంది.

## సామానులో డ్యూటీ చెల్లించవలసిన వస్తువులు

ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, **"కస్టమ్స్ డిక్లరేషన్ ఫారమ్‌లు"** అందుబాటులో ఉంచబడతాయి. కస్టమ్స్ పన్ను విధించదగిన వస్తువులను కలిగి ఉన్న ప్రయాణికులు, కస్టమ్స్ డ్యూటీ చెల్లింపు కోసం కస్టమ్స్ కౌంటర్ దగ్గర వాటిని సమర్పించాలి.

కస్టమ్స్ ప్రాంతంలో రెండు ఛానెల్‌లు ఉన్నాయి, అవి గ్రీన్ ఛానల్ మరియు రెడ్ ఛానల్.

**గ్రీన్ ఛానల్** : పన్ను చెల్లించవలసిన అవసరం లేని లేదా నిషేధించబడిన వస్తువులు లేని ప్రయాణికుల కోసం.

**రెడ్ ఛానల్** : పన్ను చెల్లించవలసిన లేదా నిషేధించబడిన వస్తువులను కలిగి ఉన్న ప్రయాణికుల కోసం.

**అతిథి (Atithi) మొబైల్ యాప్**

నిషేధిత వస్తువులు, సుంకం విధించదగిన వస్తువులు, డ్యూటీ ఫ్రీ అలవెన్స్ అర్హతకు మించి సుంకం విధించదగిన వస్తువులను కలిగి ఉన్న ప్రయాణికులకు కస్టమ్స్ డిక్లరేషన్ ఫారమ్ తప్పనిసరి మరియు వారు రెడ్ ఛానెల్‌ని ఎంచుకోవలెను. ATITHI మొబైల్ యాప్‌ని ఉపయోగించడం ద్వారా ప్రయాణికులు భారతదేశానికి ప్రయాణించే విమానంలో ఎక్కే ముందే కస్టమ్స్ పన్ను చెల్లించవలసిన వస్తువుల మరియు కరెన్సీ డిక్లరేషన్ కూడా ఫైల్ చేయవచ్చు.

**అదుపులోకి తీసుకున్న సామాను (Detained Baggage)**

ఏదేని ప్రయాణికుడు తగిన సుంకాన్ని చెల్లించలేనప్పుడు, ఆమె/అతను భారతదేశం నుండి బయలుదేరే సమయంలో తిరిగి ఎగుమతి చేయడానికి లేదా సుంకం చెల్లించిన తర్వాత క్లియరెన్స్ కోసం ఆమె/అతని బ్యాగేజీని అదుపులోకి తీసుకోమని కస్టమ్స్ అధికారులను అభ్యర్థించవచ్చు.

**తప్పుగా నిర్వహించబడిన సామాను (Mishandled Baggage)**

ఒకవేళ ఎయిర్‌లైన్స్ వారు బ్యాగేజీని పోగొట్టినా లేదా తప్పుగా హ్యాండిల్ చేసినట్లయితే, అటువంటి ప్రయాణికులు పోయిన బ్యాగేజీని పొందటానికి సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించవలసిందిగా అభ్యర్థన. ప్రయాణికుడు ముందుగా తప్పిపోయిన సామాను కోసం ఎయిర్‌లైన్స్‌తో Property Irregularity Report (PIR) దాఖలు చేయాలి. అదే సమయంలో, అతను/ఆమె తప్పిపోయిన బ్యాగేజీలోని వస్తువులను సూచించే డిక్లరేషన్‌ను ఫైల్ చేయాలి. పాస్‌పోర్ట్ లేదా బ్యాగేజీ తాళం చెవులను ఎయిర్‌లైన్స్‌కు అప్పగించాల్సిన అవసరం లేదు.

**నిషేధించబడిన మరియు నియంత్రిత వస్తువుల మధ్య వ్యత్యాసం**

'నిషేధించబడిన వస్తువులు' భారతదేశంలోకి అనుమతించబడవు, 'నియంత్రిత వస్తువులు' మాత్రం నిబంధనల ప్రకారం అవసరమైన షరతులకు లోబడి భారతదేశానికి తీసుకురావచ్చు. నియంత్రిత మరియు నిషేధించబడిన వస్తువులకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు క్రింద ఇవ్వబడ్డాయి.

| నియంత్రిత వస్తువులు | నిషేధించబడిన వస్తువులు |
|---|---|
| • ఆయుధాలు మరియు మందుగుండు సామగ్రి<br>• మెడిసిన్స్ & డ్రగ్స్<br>• కొన్ని మొక్కలు మరియు వాటి ఉత్పత్తులు, అంతరించిపోతున్న జాతుల మొక్కలు మరియు జంతువులు.<br>• పెంపుడు జంతువులతో సహా సజీవ పక్షులు మరియు జంతువులు<br>• నియంత్రించబడిన ఫ్రీక్వెన్సీల టెలిఫోన్ మరియు టెలిఫోనీ పరికరాలు<br>• డ్రోన్లు | • నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాలు<br>• నకిలీ మరియు పైరేటెడ్ వస్తువులు<br>• వన్యప్రాణుల ఉత్పత్తులు, పేర్కొనబడినటువంటి సజీవ పక్షులు మరియు జంతువులు<br>• నకిలీ కరెన్సీ<br>• అశ్లీలమైన, అసభ్యకరమైన సామగ్రి<br>• పురాతన వస్తువులు<br>• భారతీయ బాహ్య సరిహద్దులు తప్పుగా చూపబడిన మ్యాప్‌లు మరియు సాహిత్యం |

పన్ను విధించదగిన/నిషేధించబడిన వస్తువులతో గ్రీన్ ఛానెల్‌ని ఎంచుకున్న ప్రయాణీకులు ప్రాసిక్యూషన్/పెనాల్టీ విధింపునకు బాధ్యులు. మరియు సదరు వస్తువుల జప్తు కాబడును. మాదక ద్రవ్యాలు మరియు సైకోట్రోపిక్ పదార్థాలను రవాణా చేయడం జైలు శిక్షతో కూడిన తీవ్రమైన నేరం.

*మరింత సమాచారం కోసం:*

- హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ వాట్సప్ నంబర్-08330953050
- భారత కస్టమ్స్ వెబ్‌సైట్ http://hyderabadcustoms.gov.in మరియు http://www.cbic.gov.in ను సందర్శించండి
- భారత కస్టమ్స్ చట్టం, 1962 ప్రకారం బ్యాగేజీ నియమాలు, 2016 ను చూడండి.

***గమనిక**: కంటెంట్ కేవలం కస్టమ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఉద్దేశించబడింది. చట్టపరమైన లేదా వృత్తిపరమైన ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. కస్టమ్స్ విషయంలో తదుపరి మార్గదర్శకత్వం లేదా వివరాల కోసం దయచేసి కస్టమ్స్ కౌంటర్లను సంప్రదించాలని సూచన.*

కస్టమ్స్ మరియు కేంద్ర పన్నుల శాఖ

హైదరాబాద్ జోన్